**Namaste Telangana**

# వారంలోగా 1,520 పీఈటీ పోస్టుల భర్తీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 1,520 వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల (పీఈటీ) పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీచేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సెప్టెంబర్ 1నాటికి ఆయా పోస్టులను భర్తీ చేసుకోవాలని జిల్లా విద్యాధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. ప్రస్తుతం అన్ని పాఠశాలల్లో ఆటలు నేర్పడానికి తగిన సంఖ్యలో వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు (పీఈటీ) లేరు. పోస్టుల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వెంటనే భర్తీకి నిర్ణయం తీసుకున్నామని విద్యాశాఖ అధికారులు తెలిపారు.